

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో

# హైకోర్టు జడ్జి

**మంత్రాలయం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక హైకోర్టు జడ్జి బసవరాజు శనివారంమంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదా యబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మం వచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.


కర్నూలు | నంద్యాల

వార్త

2 ఏప్రిల్, 2023 ఆదివారం పేజీలు 4





## అర్థంతరంగా నిలిచిపోయిన ట్రస్ట్‌బోర్డు సమావేశం

**శ్రీశైలంప్రాజేక్టు,ఏప్రిల్01,ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హిందూ దేవాలయాల అబివృద్దిని కాంక్షిస్తూ అయా దేవాలయాల్లో పాలకమండలిని ఏర్పాటు చేసింది.దేవాలయాల ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా భగవంతునికి,భక్తుడికి అనుసందానంగా ఉండి ఆలయాల పవిత్రతను కాపాడేందుకు ట్రస్టబోర్డును నియమించింది.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం మహపుణ్యక్షేత్రంకు కూడా పాలకమండలిని 16 మందిని నియమించడం జరిగింది. ఈక్రమంలోనే ట్రస్ట్‌బోర్డు నియమించి పట్టుమని రమారమి 13 నెలలు కావస్తున్నప్పటికి బోర్డులో ఉన్నావారికే విబేదాలతో అంతర్గత మేధోమధనం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈక్రమంలోనే బోర్డు సభ్యుల్లో కొందరు అయా రకాల వివాదాల్లో చిక్కుకోని వైరల్‌గా మారారు.ఇందులో ఆధ్యక్ష స్థానంలో ఉన్నావారు పడితరం అవినీతి జరుగుతుందని భహిరంగంగా మీడియాకు ఎక్కి రచ్చచేయడం,మరో సభ్యురాలు అక్రమ దర్శనాలు అడియే కలకలం సృష్టించడం,మరో సభ్యులు అవినీతి అనే మాట వాడకం ఆధ్యక్షుని వ్యక్తిగతం అని మరో సభ్యులు,అవినీతి అనేది లేకుండా అంత సక్రమంగా జరుగుతుందని,పాలక మండలి సభ్యులతో సక్యతగా ఆధ్యక్షులు వ్యవహరిస్తుండడంలేదని అరోపణలు చేసుకోవడం,దేవస్థానంలో తాత్కలిక ఉధ్యోగాలు,టెండర్లు తమ వారికి కట్టబెట్టాలని వ్యవహరించడం తదితర వంటివి వరుస సంఘటనలు చోటు చేసుకోవడం క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున దుమారాలు రేగిన సంఘటనలు చర్చానీయాంశంగా మారాయి.కాగా శనివారం నాడు శ్రీశైల దేవస్థానం పరిపాలన సమావేశ భవనంలో జరిగిన కొద్దిసేపులో దేవస్థానం వర్సెస్ ట్రస్ట్ బోర్డు నడుమ రసబసా వాతా వరణం జరిగినట్లు విశ్వసనీయా సమాచారం. ఈ సమావేశంకు ట్రస్ట్‌బోర్డు సభ్యులు చాల వరకు గైర్హాజరైనట్లు తెలిసింది.మొదటగా పాలకమండలిలోని అసమ్మతి సేగలతో ప్రారంభమైయి సమావేశంలో సభ్యుల మధ్య పలు రకాల బిన్న అబిప్రాయాలు వెల్లడికి దారితీసినట్లు క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.అదే విధంగా బోర్డులోని కొందరు సభ్యులు వరుస వివాదాలు భహిర్గతం అవుతున్న నేపధ్యాంలో వక్తిగతంగా రాజీనామాస్త్రంకు కూడా సిద్దపడినట్లు విశ్వసనీయ సమాచారం.శనివారంనాడు సమావేశంకు హాజరైన ట్రస్ట్‌బోర్డు సభ్యులు తమ వారి తరుపున శ్రీశైలంకు వచ్చేవారికి ప్రత్యేక దర్శనాలు,వసతి,తదితర వంటివి ఉచితంగా కల్పించాలని వారు తెలియపరచడంతో అందుకు దేవస్థానం అదికారులు ససేమిరా అన్నందుకు కొద్దిసేపు కొందరు సభ్యులు సమావేశ సంప్రదాయాన్ని మరచి కస్సు బుస్సు లాడినట్లు ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈ నేపధ్యాంలోనే దేవస్థానం ఆదికారులు ఐక్యతరాగం వినిపించి తమ విధుల్లో ట్రస్ట్‌బోర్డు జోక్యం చేసుకుంటూ గోంతేమ్మ కోరికలు కొరితే తమకు తగదని తెల్చిచేప్పి సమావేశం నుండి మధ్యలోనే వెలుపలకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.ఈక్రమంలోనే పాలకమండలి సమావేశంకు వస్తే దేవస్థానం అన్నదానంలో దేవుని ప్రసాదం స్వీకరించకుండా ప్రత్యేకమైన వంటకాలు వండించాలంటూ,జీడిపప్పు పకోడిలు,రవ్వలడ్లు తదితర వంటకాలు చెయించుకుంటూ తిరిగి దేవస్థానం సిబ్బందిని పలు విధాలుగా అసహనం మాటలు మాట్లాడటం జరుగుతుందని దేవస్థానం ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈక్రమంలోనే దేవస్థానం వర్సెస్ ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఉప్పు,నిప్పులా వ్యవహరించడం దేవస్థానం అబివృద్దికి,భక్తుల సౌకర్యాలు కల్పించే దశగా అడుగులు ఏ మాత్రం ముందుకు సాగుతారో వెచిచూడాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో శ్రీశైలం అర్చకుడు దుర్మరణం



**శ్రీశైలంప్రాజేక్టు, ఏప్రిల్1, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా శిఖరేశ్వరం సమీపంలో శనివారంనాడు రోడ్డుప్రమాదంలో ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలైయ్యారు.వివరాలలోకి వెళితే దోర్నాల వైపు నుండి శ్రీశైలం వైపు వస్తున్న ఏపి07బియు1981 నెంబర్ గల వాహనం,శ్రీశైలం నుండి దోర్నాల వైపు స్కూటి రెండు వాహనాలు ఎదురెదురుగా డీకోనడం జరిగింది. ఈక్రమంలో శ్రీశైలం దేవస్థానంలో ఆర్చకుడిగా పనిచేస్తున్న చల్మి కోటి శివనాగ ప్రసాద్ స్కూటిపై వేళ్తు మృత్యువాత పడ్డాడు.స్కూటిని డోకోన్న బోలేరా వాహనం అదుపు తప్పి ప్రక్కన ఉన్నా డీవైడర్‌ను డీకోట్టి బోల్తా పడింది. ఈక్రమంలోనే బోలేరా వాహనంలో వ్యక్తికి ఇనుప రాడ్డు పోట్టలో కుచ్చుకోని మృత్యువాత పడ్డాడు.ఈ విషయం తెలుసుకున్న దేవస్థానం సిబ్బంది,దోర్నాల పోలిసులు సంఘటన స్థలికి చేరుకోని పరిశీలించారు.తదనంతరం దోర్నాల పోలిసులు కేసు నమొదు చేసుకోని మృత్యువాత పడ్డా ఇరువురిని పోస్టుమార్టం నిమిత్తం మార్కపురం వైధ్యశాలకు తరలించారు.ప్రమాదం జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు తెలియారావాల్సి ఉంది.

## 'పది' పరీక్షల్లో విద్యార్థులు

# పరేషాన్...

- మారిన పదో తరగతి పరీక్షల తీరు..
- ఒక్కో సబ్జెక్టుకు రెండు పేపర్ల విధానానికి స్వస్థి..
- సైన్స్(పిఎస్, ఎన్ఎస్) పరీక్షపై విద్యార్థుల్లో ఆందోళన..
- భౌతికశ్త్రాసం, జీవశ్త్రాసంలకు ఒకే పరీక్షపై సంధిగ్ధత..

**కోసిగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

**"పది పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 3వ తేది సోమవారం నుంచి జరగనున్నాయి.. గతేడాది ఏడు పేపర్లు పెట్టగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో వాటిని ఆరు పేపర్లకే కుదించి పరీక్షలు నిర్వహించేలా పరీక్ష విధానంలో మార్పులు తీసుకొచ్చారు.. ఈ ఏడాది భౌతి కశ్త్రాసం, జీవశ్త్రాసం(పిఎస్, ఎన్ఎస్)కు వేర్వేరుగా ప్రశ్న పత్రాలు, వేర్వేరుగా 12పేజీల ఆన్సర్ బుక్‌లెట్‌లు ఇస్తారు.. దీనిపై విద్యార్థులు భారీగా పరేషాన్ అవుతున్నారు.. ముఖ్యంగా సైన్సు ఉపాధ్యాయుల్లో బాగా ఆందోళన నెలకుంది.. ఈపరీక్షకు సంబంధించి ఇప్పటికే నిర్వహించిన ప్రీ పబ్లిక్ పరీక్షలో ప్రాక్టీస్ చేయించినా చాలా పాఠశాలల్లో విద్యార్థులు ఫిజిక్స్ ఆన్సర్ బుక్‌లెట్‌లో ఎన్ఎస్ ప్రశ్నలకు సంబందించిన సమాధానాలు రాశారు"..**

2లో

పిల్లలకు ఈ నూతన విధానం అలవాటు కావాలని, ఎన్‌సీఈఆర్‌డి పరీక్షలు రాసే వారు ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయోలజీ ఇలా కాకుండా మూడు పేపర్లు విడివిడిగా రాస్తారని, కనీసం మన విద్యార్థులు రెండు పేపర్లు పోతు ఎలా అని చెప్పి పాఠశాల విద్యాశాఖ రెండు పేపర్లు వేర్వేరుగా రాసేలా ఈ ఏడాది నూతన విధానం ప్రవేశ పెట్టింది..

**ఈ సారి పరీక్షలు ఎలా రాస్తారోననే అనుమానం:** గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఎన్నడూ లేనంత తక్కువ ఉత్తీర్ణత నమోదైంది.. అంతకు ముందు ఏడాది వరకూ ఎప్పుడు 90 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత నమోదవ్వలేదు.. అలాంటిది గతేడాది రాష్ట్ర వ్యాప్తంగా 55 నుంచి 60 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు..ఏకంగా సుమారు 40 నుండి 45 శాతం మంది విద్యార్థులు పరీక్షలు తప్పారు.. గతేడాది ఒక్క విద్యార్థి కూడా పాసవ్వని బడులు కూడా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్నాయి.. దీంతో ఇటీవల జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించి పదో తరగతి పిల్లల్లో సామర్థ్యాలు పరిశీలించారు.. దాదాపుగా ఆంగ్లం, గణితం, సాంఘీకశాస్త్రం, తెలుగు సహా అన్నింట్లోనూ వారు బలహీనంగా ఉన్న విషయం తెలుసుకున్నారు.. ఈ సవాళ్ల నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తారో, ఉత్తీర్ణత ఎలా ఉంటుందోనన్న ఆందోళన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో నెలకుంది..

**ప్రశ్నపత్రంలో సీరియల్ నంబరు వేర్వేరుగానే:** విద్యార్థులు రాస్తున్న సైన్సు పేపరులో సీరియల్ నంబరు ఒకటి నుంచి 16 వరకు ఫిజిక్సు అంటే భౌతిక శాస్త్రంకు సంబందించిన ప్రశ్నలు, అలాగే 17 నుంచి 33వ ప్రశ్న దాకా జీవశాస్త్రం ఎన్ఎస్ సబ్జెక్టుకు సంబందించిన ప్రశ్నలుంటాయని అధికారులు తెలియజేస్తున్నారు..పొరపాటున 17వ నంబరు ప్రశ్నకు భౌతికశాస్త్రం సమాధాన పత్రంలో అది రాస్తే ఆ మేరకు ఈ సమాధానాన్ని ఇన్‌వ్యాలిడ్‌గా పరిగణిస్తారు..ఇది లేకుండా ఉండాలంటే 1 నుంచి 16 వరకు భౌతికశాస్త్రం ప్రశ్నావళికి ఆన్సర్ బుక్‌లెట్‌పైనే రాయాలి..జీవశాస్త్రంకు కేటాయించిన 17 నుంచి 33 నంబర్లు దాకా సంబందిత అన్సర్ సీట్లో సమాధానం రాయాలని ఇందుకు ప్రతి 15 నిమిషాలకొకసారి ఇన్విజిలేటర్లు గుర్తు చేస్తూ పిల్లలను అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు.. ఈ విషయాన్ని ప్రతి పరీక్ష గదిలో బోర్డుపై సైతం రాయాలని సూచించినట్లు తెలుస్తోంది. తాము ఎంత ప్రాక్టిస్ చేయించినా ఇప్పటికీ చాలా మంది విద్యార్థులు పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షలోనే అయోమయం అంటే పరేషాన్ చెంది ఒకటే బుక్‌లెట్‌పై జీవశాస్త్రకు



# కంచే.. చేను మేసిందా..!




**కర్నూలు క్రైమ్,ఏప్రిల్, 1,ప్రభాతవార్త :** కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ నందు కనిపించకుండా పోయిన 105 కేజీల వెండి వస్తువులు రెండు లక్షల 5 వేల రూపాయల నగదును దొంగలించిన ఇద్దరు పోలీసులను ఇద్దరు సమన్యులను జైలుకు పంపుతున్నట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఎస్పీ వ్యాస్ ఆడిటోరియంలోని పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ 27|1|2021 తేదీన అప్పుడున్న సీఐ విక్రమ్ సింహ పంచలింగాల చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం సేలం టౌన్ కి చెందిన భారతి గోవిందరాజ్ వాహనాన్ని తనికి చేయగా అతని వద్ద ఎలాంటి ఆధారాలు బిల్లులు లేకుండా 105 కేజీల వెండి వస్తువులు రెండు లక్షల 5 వేల నగదును పోలీసు నిబంధనల ద్వారా సీజ్ చేసిన సోమ్ముని అప్పటి పోలీస్ స్టేషన్ రైటర్ రమణ బాబుకు అప్పగించారు.కమర్షియల్ టాక్స్ డిపార్ట్మంట్ కు లేటర్ పంపగా వాటికి సంబందించి బిల్లులు వేరిఫై చేసి 35 లక్షల పైన వేసినట్లు తెలిపారు.రైటర్ రమణబాబు వెండి వస్తువులను తాలూకా పోలీసు స్టేషన్‌లో ప్రాపర్టీ గదిలో భద్రపరిచారు. 20,5000లు పై అధికారులకు తెలియకుండా సోంత ఖర్చులకు వాడుకున్నారు.

■ తాలూకా పోలీస్ స్టేషన్లో పోలీసులే దోంగతనం ■ ప్రస్తుత రైటర్ అమరావతి,గత రైటర్ రమణబాబు అరెస్ట్.... ■ మరో ఇద్దరు సహాయంతో స్టేషన్లో వెండి దనం మాయం ■ తప్పు చేస్తే తప్పించుకోవడం సాధ్యం కాదు ■ నిష్పక్షపాతంగా విచారణ ■ పారి పోతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ■ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ■ నిందితులను మీడియాకు ఎందుకు చూపించలేదు ? ■ సామన్యులనైతే చూపిస్తారు కదా..! ■ నిష్పక్షపాత వైఖరి అంటే ఇదేనా.. ■ ప్రజల బహిరంగ చర్చ ....!

## రానున్న ఎన్నికల్లో గృహసారథులు.. సచివాలయ కన్వినర్లు..




- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు,ఏప్రిల్1,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో గృహసారథులు..సచివాలయ కన్వినర్లు. .గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జగ నన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై జెసిఎస్ మం డల ఇంచార్ జ్లు,సచివాలయ కన్వినర్లు వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ శ్రేణులకు మంత్రి జయరాం దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షే మాన్ని మరియు అభివృద్ధి విషయంలో సరి కొత్త చరిత్రను సృష్టించా లన్నారు. ఇప్పుడు నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం చేసిన మంచిపనులను ప్రజ లందరికి గుర్తు చేస్తూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని గృహ సారథులే పార్టీ రథ సారథులుగా మారి మన సిఎం జగన్ ఆలోచనలు, ఆశయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చాలని అర్హులైన పేదప్రజలకు ఏదైన కారణాలతో సంక్షేమ పథకాలు అందక పోతే వారి సమస్యను పరిష్కరించి వారందరికి కూడా జగనన్న అందిస్తు న్న సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీని వాసులు,గుమ్మనూరు నారాయణ స్వామి, మండల కన్వినర్ వీరేష్,షఫీవుల్లా, భీమ ప్పచౌదరి,గుమ్మ నూరు నారాయణ, జడ్‌పిటిసి కిట్టు,హొళగుంద సీనియర్ నాయకుడు శేషప్ప,హొ ళగుంద ఎంపిపి తనయుడు ఈసా, ఆలూరు ఎంపిపి జట్టెప్ప గారి రంగమ్మ,అన్ని మండలాల నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్లు నెత్తికెక్కాయి....డబ్బులిస్తే గెలుస్తామన్న వారికి

## ఎమ్మెల్సీ ఎన్నికలు కనువిప్పు కావాలి

- త్రాగునీటి కష్టాలు తీర్చలేని శిల్పా కుటుంబం
- టైంపాస్ కోసం కౌన్సిల్ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే
- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి



**నంద్యాల విద్య, ఏప్రిల్, 1, ప్రభాతవార్తః** 20 సంవత్సరాలుగా మున్సిపాలిటి శిల్పా కుటుంబం అధీనంలోనే ఉందని ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించడంలో శిల్పాకుటుంబం విఫలమయిందని మాటి మాటికి అంతమెజార్టీతో గెలిచాం, ఇంత మెజార్టీతో గెలిచాం అని చెప్పుకోవడం తప్పా ప్రజలకు చేసింది ఏమి లేదని టిడిపి హయాంలో చేసిన పనులు మేం చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటుగా లేదా అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి అరోపించారు. శనివారం తులసి వనం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ముందునుంచే మంచినీటి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదని పట్టణంలో తాగునీరు మూడు, నాలుగు రోజులకోక సారి నీరు విడుదల చేస్తున్నారని శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి వెళ్లిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి టైంపాస్‌కోసం వెళ్లినట్లు ఉందని సమావేశంలో శిల్పా అధికారులపై, సిబ్బందిపై అగ్రహం ప్రదర్శి సిబ్బందిని సస్పెండ్ చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మంచినీటి సమస్య పరిష్కరించడంలో విఫలమయిన మిమ్ములను ఏమిచేయాలని ప్రశ్నించారు. సంక్రాంతికి, ఉగాదికి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారని నేటికి నీటిని ప్రజలకు అందించలేకపోతున్నారని పేర్కొన్నారు. అమృత్ పథకం డిపిఆర్ వివరాలు ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. దివంగత నేత మాజీ ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి అమృత్ పథకం టిడిపి హయాంలో తీసుకువస్తే మేమే తెచ్చామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.

2లో

## కర్నూలు నగర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**



**కర్నూలు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** కర్నూలు నగర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు కర్నూలు మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ మరియు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తో కలిసి కర్నూలు స్మార్ట్ సిటీ మిషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బిర్లా గేట్ ఫ్లై ఓవర్ క్రింద భాగంలో రూ.1.83 కోట్ల వ్యయంతో కె-3 (కర్నూలు ఖానా ఖజానా) ఈట్ స్ట్రీట్ పనుల పురోగతి పై కలెక్టర్ అరా తీశారు. మునిసిపల్ కమిషనర్ స్పందిస్తూ ఇప్పటివరకు 1.50 కోట్ల రూపాయలకు సంబంధించిన పనులు పూర్తి చేశామని, ఈట్ స్ట్రీట్ కి సంబంధించి మిగిలిన పనులకు నిధులు విడుదల చేసేందుకు కర్నూలు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అప్రూవల్ కావాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ప్రతిపాదన లకు కమిటీ ఆమోదం తెలిపింది..ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 3వ తేది నుంచి ఒంటిపూట బడులు

**- ఉదయం 7.45 నుంచి 12.30 గంటల వరకు**

**- కమిషనరు ఉత్తర్వులు జారీ - డిఇఓ**



**నంద్యాల విద్య, ఏప్రిల్, 1, ప్రభాత వార్తః** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటిపూట పాఠశాలలు నిర్వహణ ఈనెల 3వ తేది నుంచి నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ కమిషనరు సురేష్ కుమార్ ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేసి నటు ్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. జిల్లాలోని అన్నిపాఠశాలల్లో 1 నుంచి 9 తరగతుల వారికి ఉదయం 7.45 గంటల నుంచి 12.30 వరకు నిర్వహిం చాలి. పాఠశాలలు ఈనెల 30వ తేది వరకు నడపాలి. లాస్ట్ వర్కింగ్ డే ఈనెల 30న అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలలు నిర్వహించాలి.

2లో

## 'పది' పరీక్షల్లో విద్యార్థులు పరేషాన్...

**(మొదటి పేజీ తరువాయి)** ఈ పొరపాటు పబ్లిక్ పరీక్షల్లో పునరావృత్తమైతే చివరిగా విద్యార్థులు నష్టపోతారని ఉపాధ్యాయులు గుర్తు చేస్తున్నారు.. రెండు ప్రశ్నపత్రాలు, రెండు ఆన్సర్ బుక్‌లెట్‌లు ఒకేసారి ఇస్తారు.. దీంతో విద్యార్థులు వారికి ఏ పేపర్ తేలికగా ఉందో దాన్ని ముందుగా రాసుకునే వెసులుబాటు ఉంటుంది..కానీ సమాధాన పత్రాలు వేర్వేరు ఆన్సర్ షీట్లపై రాయాల్సి ఉంటుంది.. దీంతో వాటిని రాసే క్రమంలో ఏదైన పొరపాటున ఒక దానిపై రాయాల్సిన సమాధానం మరో దానిపై రాస్తే విద్యార్థులకు నష్టం జరగుతుతందని చెప్పి వేర్వేరుగా ఒకే ఆన్సర్ షీట్‌లో సమాధానాలు రాసేలా వెసులుబాటు కల్పించాలని ఇప్పటికే ఉపాధ్యాయులు పరీక్షల విభాగం దృష్టికి తీసుకెళ్లినా పై అధికారులు స్పందించలేనట్లు తెలిసింది..సమాధానాలు రాసారని పలువురు హెచ్‌ఎంలు తెలుపుతున్నారు.. పరీక్ష ఒకే రోజు పెడుతున్నప్పుడు ఆన్సర్ సీట్ సైతం రెండింటికి కలిపి ఒకటే ఇచ్చి రాయమంటే బాగుండేదని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.. పరీక్ష వంద మార్కులకు ఉంటుంది..

**గ్రేడ్ పాయింట్ల తొలగింపు:** పదో తరగతి పరీక్షల్లో గ్రేడ్ పాయింట్ల పద్ధతి మూలంగా అనర్థాలు ఎదురవుతుండడంతో ఆ విధానానికి ప్రభుత్వం ముగింపు పలికింది.. వీటి ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యలకు వెళ్లిన సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించి గ్రేడింగ్ విధానానికి స్వస్థి పలికింది..ముఖ్యంగా ట్రిపుల్ ఐటీల్లో సీట్ల కేటాయింపు సమయంలో ఇబ్బందులు తలెత్తేవి.. గ్రేడ్ పాయింట్లు తొలగించడంతో విద్యార్థుల్లో పఠనాశక్తిలో మార్పులు వస్తాయని ప్రభుత్వం భావించింది.. పరీక్ష సమయంలో మూడు గంటలుండగా అదనంగా మరో 15 నిమిషాలు కేటాయించింది..

## కళ్లు నెత్తికెక్కాయి....డబ్బులిస్తే గెలుస్తామన్న వారికి ఎమ్మెల్సీ ఎన్నికలు కనువిప్పు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)** డబ్బుతో ఓట్లు కొనుక్కోవచ్చు అన్న వారికి, 151 సీట్లు గెలిచామని కళ్లు నెత్తికెక్కాయని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభ ద్రులు ఇచ్చిన తీర్పు మొఖం మీద కొట్టినట్లు అయిందని పేర్కొన్నారు. ఆర్‌ఎఆర్‌ఎస్‌ను నాశనం చేశారని మెడికల్ కళాశాలయు అనుమతులు లేవని మెడికల్ కౌన్సిల్ వారు తెలిపినట్లు అరోపించారు. రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు ఒక్కదానికే అనుమతి ఇచ్చారని నంద్యాల మెడికల్ కళాశాలకు అనుమతి లేకపోయినా ప్రజలను మభ్యపెడుతున్నారన్నాఉ. ప్రభుత్వాసుపత్రిలో ఓపి బ్లాక్, పాలిటెక్నిక్ కళాశాల భవనాలు, నందమూరినగర్‌కు పోయేదారిలో బ్రిడ్జి, టిడిపి హయాంలో మొదలుపెడితే మా హయాంలో వచ్చాయని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్దిచెబుతారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మాబు వలి, నాగార్జున, మద్దికేర కైలాష్, మణియార్ ఖలీల్, నూనెపల్లె జయప్రకాష్, సగినాల తిమ్మయ్య, మంజుల సుబ్బరాయుడు, మామిడి నాగరాజు, కొమ్ము శ్రీహరి, లక్ష్మీ, విజయభాస్కర్‌రెడ్డితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచె చేను మేసింది



**(మొదటి పేజీ తరువాయి)** ముద్దాయి రమణబాబు తాలూకా పోలీస్ స్టేషన్ నుండి ట్రాన్స్‌ఫార్ అయ్యాక తర్వాత వచ్చిన రైటర్ అమరావతికి డబ్బులు వెండి వస్తువులు చూపించి కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ ఫైన్ ఎక్కువ వేయడంతో సొమ్ము యజమాని రిలీజ్ చేసుకోసుటకు ఆసక్తి చూపడం లేదని రైటర్ అమరావతికి తెలిపాదు.సొమ్ము యజమానిని విచారించుకుని సొమ్ము రిలీజ్ కు ఇబ్బంది పడుతున్నాడని గ్రహించి ఎలాగైనా ఆసొమ్మును కాజేయలని తాలూకా పోలీస్ స్టేషన్ రైటర్ అమరావతి ఆమె భర్త విజయ్ కుమార్ తో కలిసి దొంగలించాలని అమరావతి బంగారు దుకాణం ఉన్న మరిది భరత్ సింహకు ఇంటికి వస్తున్న కరిగించి వాటి రూపాన్ని మార్చి నగదు చేసుకోవాలని కుట్రపన్నారు.అమరావతి నగదును వెండి వస్తువులను అప్పగించిన గత స్టేషన్ రైటర్ రమణ బాబుకి చెప్పకుంటే తప్పు బయట పడుతుందని గ్రహించి రమణ బాబుని కూడా భాగస్వామ్యం చేసుకోవాలని అమరావతి మాట్లాడి ఒప్పించింది. పథకం ప్రకారం దొంగిలించాలని మూకుమ్మడిగా కుట్రపన్నారు.అదును కోసం వేచి చూసి 24 /5/ 22వ తేదిన కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్లో రిపోర్ట్ అయిన ఎక్సైజ్ కేసులలోని మద్యం బాటిళ్లను ధ్వంసం చేయుటకు మద్యం బాటిలను వాహనాలలో లోడ్‌చేసి తరలించే క్రమంలో వెండి వస్తువులను దొంగిలించడానికి ఆదే అదును అనుకుని పోలీసు స్టేషన్లో ఫస్ట్‌ఫ్లోర్ లో ఉన్న వెండి వస్తువులను తీసుకొని సీఐ రూమ్ లో ఉన్న బీరువాలోకి మార్చి గ్రిల్ లేని కిటికీ గడే తెరిచినట్లు తోటి పోలీస్ రైటర్ అయిన రమణబాబుతో విషయం చెప్పగా అతను కూడా అదే సరైనా సమయం అని చెప్పడంతో సీఐ ఎస్ఐలు స్టాఫ్ మద్యంబాటిల్ ధ్వంసం చేయుటకు వాహనాలతో పాటు వెళ్ళగా రైటర్ అమరావతి ఇంటికి వెళ్ళింది. తర్వాత రాత్రి 11:30 కు సివిల్ డ్రెస్‌లో వచ్చి సె ంట్రీతో మాట్లాడి ఎవరూ లేకపోవడంతో అదే రోజు తెల్లవారుజామున రెండు మూడు గంటల సమయంలో అమరావతి భర్త అయినా విజయ్ భాస్కర్ సిఐ రూమ్ వెనక వైపు నుండి కిటికి నుండి లోపలికి వెళ్లి బీరువాలో ఉన్న రెండు బ్యాగ్లు ఉన్న వెండి వస్తువులను దొంగలించి వెళ్లిపోయారు. అనంతరం అమరావతి మరిది భరత్ సహాయంలో వెండి స్వరూపాన్ని 23 కేజీల వెండిని నగదుగా మార్చుకున్నారు.ఈ మధ్యకాలంలో సొమ్ము యజమాని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వేసిన ఫైన్ కట్టి రిలీజ్ ఆర్డర్ పొంది సొమ్ము రిలీజ్ కోసం తిరుగుతున్నాడని గ్రహించిన రైటర్ అమరావతి పోలీసు ఉద్యోగం పోతుందని దొంగతనం బయటపడుతుందని సొమ్ముతో కర్ణాటక కు పారిపోయి సొమ్ముని అమ్ముకుని హైకోర్టు నందు బెయిల్ తీసుకుందామని కియా కొత్త కారులో నలుగురు పారిపోతుండగా వచ్చిన సమాచారం మేరకు నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి పది లక్షల నగదును 81.52 కేజీల వెండిని సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. ఈపాత్రికేయుల సమావేశంలో టౌన్ డిఎస్పీ మహేష్ ఎస్ఐ ఎస్టి సెల్ డిఎస్పీ యుగంధర్‌బాబు 2వ పట్టణ సిఐ శ్రీనివాసులు 3వ పట్టణ సిఐ తబ్రేజ్ తాలూకా సిఐ రామలింయ్య ఎస్ మన్మథ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ తేది నుంచి ఒంటిపూట బడులు

**(మొదటి పేజీ తరువాయి)** రాష్ట్రంలోని పదవతరగతి పరీక్షలు నిర్వహించే 3,349 సెంటర్లలో ఎటువంటి తరగతులు నిర్వహించకూడదని అదేశాలు జారీచేశారు. అందరు ఈసమయాలను ఖచ్చితంగా పాటించాలి. విద్యార్థులు ఎండతీవ్రత దృష్ట్యా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు విద్యార్థులకు సమకూర్చాలని పేర్కొన్నారు. మధ్యాహ్నభోజన పథకంలో మజ్జిగను విద్యార్థులకు అందజేయాలని సూచించారు. మధ్యాహ్నభోజన పథకం సమయానుసారంగా విద్యార్థులకు అందించాలి. ఎస్‌ఎ-2 పరీక్షలు కూడ మార్పు చేసినట్లు తెలిపారు. 1 నుంచి 9 తరగతుల వారికి ఎస్‌ఎ-2 టైంటెబుల్‌ను విడుదల చేశారు. ఈనెల 20న ఫస్ట్‌ల్యాంగేజ్, 24న ఇంగ్లీషు, సెకెండ్ ల్యాంగ్వేజ్, 25న ప్రాథమిక పాఠశాలలకు లెక్కలు, ఉన్నత పాఠశాలలకు ఇంగ్లీషు, 26వ తేదిన ప్రాథమిక పాఠశాలల్లో ఈవిఎస్, ఉన్నత పాఠశాలల్లో లెక్కలు, 27వ తేది ప్రాథమిక పాఠశాలల ఓఎస్‌ఎస్‌సి ఉన్నత పాఠశాలల్లో జనరల్ సైన్స్, ఈనెల 28వ తేదిన ఉన్నత పాఠశాలల్లో సోషల్ స్టడిస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి 12.15 వరకు నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మహిమాన్వితుడు శ్రీ శివయోగి సిద్దరామేశ్వరుడు..!

:- 3వ తేదీ నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం



**ఆస్పరి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా భక్తుల ఆరాధ్యదైవం మహిమాన్వితుడు శ్రీ శివయోగి సిద్ద రామేశ్వరుదు జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఇటినా మంజునాథ్,సర్పంచ్ హరికృష్ణ,ఎంపిటిసి మౌనిక బసవరాజులు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ సోమవారం నుండి 8వ తేదీ శనివారం వరకు జరిగే జాతర ఉత్సవాలకు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరాతి సుందరంగా అలంకరించినట్లు తెలిపారు. ఈ ఉత్సవాల వివరాలు ఇలా వున్నాయి. 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు స్వామి వారి ఆలయంలో గంగపూజ,ఆకుపూజ,మహామంగ ళారతి తదితర పూజలు నిర్వహించి సాయంత్రం నందికోలు సేవా కార్యక్రమం నిర్వహిస్తారు. 6న గురువారం ఉదయం ఆలయంలో స్వామి వారికి గంగపూజ,ఆకుపూజ,పంచామృతాభిషేకం ,కుంకు మార్చన,మహామ ంగళారతి,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6.25గంటలకు మహా రథోత్సవం, 7న శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు,8న శనివారం ఉదయం 9గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కుంకుమ,బుక్కుపిండి ఆట,పెళ్లిపాటలు,పార్వతీదేవి అలుగుట,శ్రీ వీరభద్ర కళగము తదితర పూజా కార్యక్రమాలు,11గంటలకు పార్వతీ పరమేశ్వరుల పల్లకి,నందికోలు సేవ,వీరభద్రుడు సేవ అనంతరం గ్రామ పెద్దల ఆద్వర్యంలో గ్రామ పురవీధుల్లో చిన్నా,పెద్ద తేడా లేకుండ ఆనందోత్సవంతో అందరు ఐక్యభావంతో రంగులు చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా ఆట ఆడుకుంటూ శ్రీ వీరభద్రస్వామి దేవా లయం వరకు వెళ్లి అక్కడ మహామంగళారతి చేసుకుని వసం తోత్సవం కార్యక్రమాన్ని ముగిస్తారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి :-** శుభకృత్ నామ సం"చైత్రశుద్ద పౌర్ణమి సందర్బంగా జరిగే శ్రీ శివయోగి సిద్ద రామేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త ఇటినా మంజునాథ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతరకు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ తాగునీటి వసతి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తుపై సమీక్ష..

-గృహ సారథులు, కన్వీనర్ల సమన్వయంతోనే సంక్షేమ అభివృద్ధి..



**కోసిగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ సచివాలయ గృహ సారదులు, కన్వీనర్ల సమన్వయంతోనే ముందుకు కొనసాగుతోందని మండల జెసిఎస్ ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. ఈ నెల 7వ తేది నుండి ప్రారంభమయ్యే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై శనివారం స్థానిక మండల సమావేశ భవనంలో ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటరీలకు సమీక్ష సమావేశం నిర్వహించారు.. మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మానస పుత్రికైన సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక సంక్షేమ పథకాల అమలు తీరును మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, వాలంటర్లీఉ సమన్వయంతో పనిచేయాలన్నారు..ఇందులో భాగంగా ఈ నెల 7వ తేది నుండి 14వ తేది వరకు జరుగనున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వీరికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు.. ముఖ్యంగా ప్రభుత్వం అందించిన మా నమ్మకం నీవే జగనన్న కిట్లలో అందించిన బ్యాడ్జిలను జేబులకు అతికించుకుని ప్రతి గడపకు వెళ్లి ప్రజా మద్దతు పుస్తకం ద్వారా 5 అంశాలకు సంబందించి ప్రజాభిప్రాయ సేకరణ చేసి వారు సమ్మతిస్తే వారి ఇంటికి, సెల్‌ఫోన్‌కు స్టిక్కరును అతికించాలని సూచించారు.. అంతేకాక 8296082960 అనే నంబరుకు మిస్‌డ్ కాల్ ఇవ్వాలని వారికి సూచించాలని తెలిపారు..ముఖ్యంగా 2024లో మరోసారి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరారు.. ఈ సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి దళవాయి మంగమ్మ, దొడ్డి మాజీ సర్పంచ్ నరసన్న, వివిధ గ్రామాల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు..

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**ఆస్పరి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** చిరుధాన్యాల వంటలు తింటే పోషకాలు పెరిగి పిల్లలు,గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆలూరు సిడిపిఓ లలిత,సర్పంచ్ మూలింటి రాధమ్మలు సూచించారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక 2వ అంగన్‌వాడి సెంటర్‌లో ఆలూరు సిడిపిఓ లలిత ఆద్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చిరుధాన్యాలతో వివిధ రకరకాల ప్రదర్శన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలతో చేసిన వంటకాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ఈ రోజుల్లో పోషకాలు కలిగిన వంటలు పూర్తిగా తగ్గడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ప్రతిఒక్కరు చిరుధాన్యలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఈరమ్మ,పద్మావతి, అఖీల,అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై బిజెపి కక్ష్యకట్టి అనర్హత వేటు వేసింది



**ఆదోని,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** బిజెపి పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారంలో ఉండమని గుర్తించి రాహుల్‌గాంధీపై కక్ష్యకట్టి అనర్హత వేటు వేశారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ నీలకంఠప్ప మండిపడ్డారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ నీలకంఠప్ప మాట్లాడుతూ దేశం కోసం తండ్రిని,నానమ్మని కోల్పోయిన ముగ్గురు ప్రధానమంత్రుల వారసుడు,యువ నాయకుడు జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీకి అవినీతి అంటే తెలియదన్నారు. పథకం ప్రకారం బిజెపి పార్టీయే కక్ష్యకట్టి వేటు వేశారన్నారు. ఆదాని కంపెనీకి రూ.20వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని దాని మీద జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని ఆదానికి మోడీకి ఉన్న సంబంధంపై మోడీ నోరు విప్పాలన్నారు. ఆదాని అవినీతిపై బిజెపికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పార్లమెంట్‌లో చర్చ జరపాలని పట్టుపట్టడంతో రాహుల్‌గాంధీని సూరత్ కోర్టులో 2సం॥లు శిక్ష విధించిన 24గంటల ముందే పార్లమెంట్ సభ్యత్వం తొలగించడం కక్ష్యసాధింపు చర్య అన్నారు. రాహుల్‌గాంధీ వెనుక యువత,కాంగ్రెస్ పార్టీ ఉందని ఎంతవరకైనా పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వై సాయినాథ్ పాల్గొన్నారు.

## ప్రాతకోట గ్రామ పంచాయతీకి రూ. 1,56,000లు అదాయం

**పగిద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పగిద్యాల మండలం ప్రాతకోట గ్రామ పంచాయతీకి 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంతమార్కెట్ ,బండిమెట్ట వేలం పాటలు శనివారం సర్పంచ్ పిట్టల శేషమ్మ అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తర ణాధికారి పుల్లయ్య నిర్వహించారు. ప్రభుత్వం రూ. 98,366 అప్సె ట్‌ప్రైజ్‌గా నిర్ణయించారు. అందుగుగాను సంతమార్కెట్ వేలం పాటపాడి రూ. 89,000లు లతో హుస్సేన్ భాష దక్కించుకున్నారు.బండి మెట్ట వేలం రూ. 67,000లు వేలంపాట పాడి మిద్దె మోక్షం దక్కించుకున్నారు. దీంతో గ్రామపంచాయతీకి రూ. 156000లు అదాయం వచ్చిందనీ ఈఓఆర్‌డి పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు బోరెల్లి శ్యామలమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యులు అస్లాం భాష, ఎస్ఐ నాగార్జున, పంచాయతీ కార్యదర్శి గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారం సాధించడమే ధ్యేయం-స్వాములు

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** బహుజన రాజ్యాధికారం సాధించడమే తమ ధ్యేయమని బహుజన సమాజ్ వాది పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ స్వాములు పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో శనివారం బహుజన సమాజ్‌వాది పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఒక బ్రహ్మణవాద పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ బ్రహ్మణేతర పార్టీగా, కమ్మ రెడ్డి కులాల ఆదిపత్యంలో నడుస్తున్న టిడిపి, వైసిపి లాంటి పార్టీలన్ని మనువాద పార్టీలేనని అన్నారు. అగ్రవర్ణాలు 75 ఏళ్లుగా మన ఓట్లతో గెలుపొంది అందలమెక్కిన వారు అణాగారిన కూలాలను విస్మరిస్తున్నారన్నారు.పేద ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో సమకూరిన ఆదాయాన్ని సంక్షేమం పేరుతో కొంత బహుజనులకు విదల్చి మిగిలిన సొమ్మును వాళ్ల సొంత ఖతాల్లోకి జమచేసుకుంటూ పేదప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బహుజనల మంతా ఏకమై బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, ప్రభాకర్,చిన్న, అజయ్,ఉమేష్,లోకేష్, రూబెన్, చరణ్, దేవారాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

**దేవనకొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని డిపిఓ నాగరాజునాయుడు సూచించారు. శనివారం మండల పరిధిలోని చెల్లెల చెలిమిల గ్రామంలో ఎస్‌డబ్ల్యూపిసి,గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన పాటించి సచివాలయంలో సర్వీసులు పెంచాలన్నారు. అలాగే గ్రామంలో అందరికి చెట్లు పంపిణీ చేసి చెట్లు నాటుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ, సర్పంచ్ శివరామప్ప,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ సేవాసమితి ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**హొళగుంద,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎన్‌టిఆర్ సేవాసమితి ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎన్‌టిఆర్ సేవా సమితి మండల అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సులువాయి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఎల్లార్తి అర్జున్ రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎల్లార్తి అర్జున్ మాట్లాడుతూ ప్రస్తుత ఎండాకాలంలో ఆలూరు,హొళగుందకు వచ్చే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎన్‌టిఆర్ అభిమానులు హోటల్ ఎరెప్ప,డి కన్నయ్య,మల్లికార్జున,మెడికల్ రమేష్,హసనప్ప,సురేష్,సోమన్న గౌడ్,సుభాన్,రమేష్, నాగరాజు,హనుమంత,అలీపీరలు కలిసి సమాజసేవ చేయుటకు ముందుకొచ్చి తమవంతుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. గ్రామసచివాలయం,ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని వారంలో ఒకరోజు మజ్జిగను కూడ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్‌టిఆర్ అభిమానులు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. అలాగే ప్రతి గ్రామంలో మంచి కార్యక్రమాలను మన సేవాసమితి టీం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,హొళగుంద మండల సేవా సమితి ఉపాధ్యక్షుడు వీరేష్,శ్రీరంగ,తిక్కస్వామి,రారావి సిద్దు,మల్లి,సిద్దు, ఎన్‌టిఆర్ వీరాభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పొట్టేళ్ళ మరియు గాడిదల పందేలు

**వెలుగోడు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** గుడ్‌ఫ్రైడే పండుగ సందర్బంగా ఈ నెల 10వ తేదీన జిల్లా స్థాయి పొట్టేళ్ళు మరియు గాడిదల పందేలు పోటీలు నిర్వహిస్తున్నట్లుగా మన్నెం చంద్రశేఖర్(డీనరరీ సెక్రటరీ), కంచెర్ల రమణయ్య (సంఘ భోధకులు) ఒ ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.10,016, రెండవ బహుమతి రూ.5,016, మూడవ బహుమతి రూ.3,016, గాడిదల పందెంలో మొదటి బహుమతి రూ.10,016, రెండవ బహుమతి రూ.5,016, మూడవ బహుమతి రూ.2,016లు దాతల ద్వారా నగదు బహుమతులు ఇవ్వబడుతాయని వారు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.200 చెల్లించాలని, వివరాలకు ఫోన్ నెం. 9346052227, 7799347146 సంప్రదించాలని వారు తెలిపారు.

## వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి

**పగిద్యాల, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్బంగా పగిద్యాల జెడ్పీపాఠశాల మైదానంలో శనివారం 6పళ్ల వృషభరాజముల బలప్రదర్శనపోటీలను మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి ప్రారంభించారు. వృషభరాజముల బలప్రదర్శనపోటీలలో పాల్గొనేందుకు 15వృషభరాజముల జతలు వచ్చాయి. ఈ పోటీలను తిలకించేందుకు సమీప గ్రామాలనుండి అత్యధిక సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొనడంతో మైదానం కిక్కిరిసిపోయింది. బండను లాగుతున్న నేపథ్యంలో కేకలు ఈలలమోతలతో మారుగ్రోయిపోయింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, వైకాపా నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, పల్లె రమేష్‌రెడ్డి, భూషిరెడ్డి, అలయ ధర్మకర్త మండలి చైర్మెన్ బూజుల సుధాకరెడ్డి, ధర్మకర్తలు గంగిరెడ్డి గారి మద్దిలేటిరెడ్డి, లక్ష్మిరెడ్డి, వాసురెడ్డి, రమణయ్యశెట్టి, రైతు కమిటీ సభ్యులు నాగేశ్వరెడ్డి, భాస క్రరెడ్డి, గంగిరెడ్డిగారి లక్ష్మిరెడ్డి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ సందర్భంగా బండలాడుగు పోటీలు

**సిబెళగల్,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని మారందొడ్డి గ్రామంలో శనివారం శ్రీరామనవమి పండుగ సందర్బంగా గ్రామ పెద్దలు దేవాలయ ధర్మకర్తలు బండలాగుడు పోటీలు నిర్వహించారు.ఈ బండలాడుగు పోటీల్లో ఎనిమిది జతలు పాల్గొనగా మొదటి బహుమతి గోనెగండ్ల మండలం పెద్దనేలటూరు గ్రామానికి చెందిన సీతారాముడు వృషభాలు రూ.30వేలు గెలుపొందినట్లు గ్రామపెద్దలు తెలిపారు.రెండవ బహుమతి సిబెళగల్ మండలం సంగాల గ్రామానికి చెందిన కృష్ణ వృషభాలు రూ.20వేలు గెలుపొందినట్లు అలాగే మూడవ బహుమతి గూడూరు మండలం మునగాల గ్రామానికి చెందిన అంజనమ్మ వృషభాలు రూ.15వేలు గెలుపొందగా,నాల్గవ బహుమతి ఆస్పరి మండలం శెట్టిపల్లె గ్రామానికి చెందిన ఈరన్న వృషభాలు రూ.10వేలు గెలపొందినట్లు గ్రామపెద్దలు,సర్పంచ్, ఎంపిటిసి తెలిపారు.ఈ పోటీలను గ్రామంలోని రైతులు,మహిళలు పెద్దఎత్తున వీక్షించినట్లు వారు తెలిపారు.

## టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.25వేల విరాళం

**బనగానపల్లె,ఏప్రిల్1,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి గోస్పాడుకు చెందిన డి.శ్రీనివాస్ వారి సతీమణి డి.ప్రశాంతి వీరి కుమార్తె డి.గాయత్రి పెద్దమ్మ తల్లి పై ఉన్న భక్తితో రూ.25వేలు విరాళాన్ని పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు శనివారం అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విరాళం అందజేసిన దాత కుటుంబ సభ్యులకు శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళల ఉంటాయన్నారు.అలాగే ఆలయ కమిటీ తరుపున దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వసుధా ఫౌండేషన్ ద్వారా రూ.30వేలు ఆర్థిక సహాయం

- తొమ్మిది సంవత్సరాల నుండి వసుధా ఫౌండేషన్ ద్వారా పలు సేవ కార్యక్రమాలు



**బనగానపల్లె రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన వసుధా ఫౌండేషన్ చైర్మన్ మద్దెన వెంకట రామరాజు ఆర్థిక సహకారంతో బనగానపల్లె పట్టణానికి మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద ప్రజలు అనారోగ్యంతో,ఆర్థిక పరిస్థితి బాగాలేక బాధపడుతున్న ఎనిమిది మందికి రూ.30వేలు ఆర్థిక సహాయం శనివారం అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా వసుధా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా వసుధా ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు పుస్తకాలు మరియు ఉపకార వేతనాలు అందజేయడం జరిగిందన్నారు.అదే విధంగా కరోనా సమయంలో ఎనిమిది మందికి ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.అలాగే రాబోయే రోజుల్లో వసుధా ఫౌండేషన్ సహకారంతో మరెన్నో సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.దాదాపు తొమ్మిది సంవత్సరాల నుండి వసుధా ఫౌండేషన్ వారి సహకారంతో ఇటువంటి సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శివచంద్రయ్య,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నాగేంద్ర కుమార్,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ భరతుడు,ఆర్యవైశ్య సంఘం నాయకులు కాసుల జంగంశెట్టి,బింగిమళ్ల సుబ్రహ్మణ్యం,రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పక్కీర్‌రెడ్డి,టీచర్ నాగరాజు,మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మల్లారెడ్డి,పక్కీర్‌రెడ్డి,ఆర్.సి.నాగిరెడ్డి,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజచేసిన - వైస్ ఎంపీపీ రాగాల రమణ

**బండిఆత్మకూరు, ఏప్రిల్, 1, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని కడమల కాల్వ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి వైస్ ఎంపీపీ రాగాల రమణ, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, పిఆర్ ఎఇ వెంకటయ్యలు భూమి పూజ చేశారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. బిసి, మైనార్టీ కాలనీల్లో 280 మీటర్లు, ఎస్సీ కాలనీలో 120 మీటర్లు, ఎస్టీ కాలనీలో 40 మీటర్ల సిసి రోడ్లు వేస్తున్నామని గ్రామంలో మొత్తం 440 మీటర్ల రోడ్లు వేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామగోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ రాగాల బాబులు, సర్పంచ్ భర్త యేసురత్నం, నన్నెసాహేబ్, మహాబూబ్‌బాష, బాలయ్య, విద్యాకమిటీ చైర్మన్ మాలిక్ బాష, చాకలి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ వేలంపాటలు

**ఆలూరు రూరల్,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ అరుణదేవి అధ్యక్షతన శనివారం ప్రతి ఏట మాదిరిగా మార్చి లోపు జరగాల్సిన వేలం పాటలు రెండుసార్లు వాయిదా వేశారు. ముచ్చటగా మూడోసారి ఏప్రిల్ నెలలో వేలం పాటలు జరిగాయి. మూడోసారి కూడా వేలం పాటలు వాయిదా పడకూడదని శనివారం సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో చిప్పగిరి ఎస్ఐ మల్లికార్జున,హాలహర్వి ఎస్ఐ విజయ్‌కుమార్,10 మంది పోలీస్ కానిస్టేబుళ్ల మద్య భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పంచాయతీ కార్యాలయంలో గుత్తేందార్లను తప్ప ఇతరులను పంచాయతీ ఆవరణలోకి రానీయకుండ వేలం పాటలు జరిగేలా బందోబస్తు నిర్వహించారు. కానీ ఈ ఏడాది కూడా హోరాహోరీగా వేలంపాటలు జరిగాయి. మొత్తానికి గత ఏడాది కంటే ఈ ఏడాది పంచాయతీకి ఆదాయం తగ్గింది. ఎట్టకేలకు పంచాయతీ వేలంపాటలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో యుఆర్‌డి ప్రకాష్ నాయుడు,పంచాయతీ కార్యదర్శి కృష్ణకుమార్,లక్ష్మన్న,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ సర్వే త్వరితగతిన పూర్తి చేయండి

:- పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్

**హొళగుంద,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** జిల్లా ఉన్నత పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న సచివాలయాలు,ఆయుష్మాన్ భారత్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హొళగుందలోని సచివాలయం-1,2,3,4లో పెండింగ్‌లో ఉన్న ఆయుష్మాన్ భారత్ సర్వే త్వరగా పూర్తి చేయాలని మహిళా పోలీసులు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలను హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కావున ఆయుష్మాన్ సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన

**మిడుతూరు, ఏప్రిల్01, ప్రభాతవార్త ;** మండకేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలైన జెడ్పీహెచ్ పాఠశాల, ఏపీ వమోడదల్ స్కూల్‌లను మండల విద్యాశాఖ అధికారరి పి.మౌలాలి శనిఆరం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లలడుతూ పదో తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని సూచించారరు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాన్ని అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 260 మంది, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు మొత్తం 500 మంది వరకు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇందులో 400 మంది రెగ్యులర్ విద్యార్థులు, ప్రయివేట్ విద్యార్థు 100 మంది దాకా ఉన్నారన్నారు.

## న్యాయవాదికి ఘన సన్మానం



**ఆదోనిలీగల్, ఏప్రిల్01, ప్రభాతవార్త ;** ఆదోని బార్ అసోసియేషన్‌కి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది డాక్టర్ అంజనప్పని ఆది భారతీయ సామాజిక సేవా సమితి సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. సమితి కార్యాలయంలో అమర్‌నాథం అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆర్ట్స్ కాలేజీ అధ్యాపకులు డాక్టర్‌బాలస్వామి మాట్లాడుతూ అన్యాయానికి గురైన పేదవారి సమస్యను బట్టి సలహాలు ఇచ్చి న్యాయం చేకూర్చే విషయంలో అంజనప్ప సిద్ధహస్తులన్నారు. ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ కక్షిదారులను పీడించే వ్యవస్థలో సేవా దృక్పథంతో అంజనప్ప పని చేస్తున్నారని కొనియాడారు. పేదరికంలో జన్మించిన అంజనప్ప ఎన్నో కష్టాలు అనుభవించి ఉన్నత చదువులు చదివి న్యాయవాదిగా, కళాశాల ప్రిన్సిపాల్‌గా చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, జగన్నాథం, తిప్పన్న, మహాదేవప్ప, ఆవుల బసప్ప, అర్లప్ప, ఈరన్న, నరసప్ప, అర్చన, సోము పాల్గొన్నారు.

## ఈ నెల 3న స్పందన

**కర్నూలు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** ఈ నెల 3 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఈనెల 4న నంద్యాలకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు

**నంద్యాల, ఏప్రిల్, 1, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో ఈనెల 4వ తేదిన శ్రీప్రథమనందీశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సభకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు వస్తున్నారని ఆయన ప్రవచనాలు వినేందుకు వేలాది మందిగా తరలిరావాలని నిర్వాహకులు శివకుమార్‌రెడ్డి,యోగా గురువు దామోదర్‌రెడ్డి, అపద్బాధవ సేవా సొసైటి నిర్వాహకులు గోళ్ల సుదర్శనంలు పేర్కొనా న్నరు. ఈనెల 4వ తేదిన హిందూ బంధువులు 50 వేల మందితో ఓంకార మంత్రం జపించి ఇండియా బుక్‌అఫ్ రికార్డులో నంద్యాల పేరు నమోదుచేసే బృహత్తర కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మన ఊరు మనగుడి, మన బాధ్యత వారి అధ్వర యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈకార్య క్రమ నిర్వాహణలో పాలుపంచుకోవడా నికి స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలని కోరారు. ఉగాది పండుగ రోజు మొదలుపెట్టిన శ్రీరామ జయరామ జయజయరామ అనే మంత్రాన్ని 13 రోజుల పాటు ప్రతిరోజు 13 భీజ అక్షరాలను, 108 సార్లు రోజు జపిస్తు రాసిన వాటిని ఈ ప్రవచన కార్యక్రమంలో వాలంటీర్లకు అందజేయాలని నిర్వాహకులు పేర్కొన్నారు. డా.గెలివి సహాదేవుడు మాట్లాడుతూ నంద్యాల చరిత్రలో నిర వ్రహిస్తున్న అతిగొప్ప అధ్యాత్మిక కార్యక్రమం శ్రీమద్రామాయణ వైభవ అధ్యాత్మిక కార్యక్రమం అన్నారు. కార్యక్రమానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు నెరవాటి సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రవచన సమయానికి ముందుగా వచ్చిన అశీనులై భక్తులు సహకరించాలని తమ వెంట మంచినీటి తెచ్చుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కశెట్టి కృష్ణమూర్తి, పోలూరు సుబ్బారావు, మారం శేషయ్య,మోహన్, ప్రొగ్రామ్ మీడియా ఇంచార్జీ చింతలపల్లె వాసు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామికి రూ.6.04లక్షల ఆదాయం

**బేతంచెర్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి రూ.6,04,406ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారాయి.స్వామివారి టిక్కెట్లు,లడ్డూ విక్రయాలు,వసతి గదుల అద్దెలు,ఇతర సేవ టిక్కెట్ల ద్వారా ఈ ఆదాయం చేకూరినట్లు వారు తెలిపారు.ఇందులో డోన్‌కు చెందిన రామమద్దయ్య అనే భక్తుడు స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.60వేలు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు.స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని వారు కోరారు.

## వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కుకు సహాకరించండి-తహాశీల్దార్ రాజేశ్వరి

**వెల్దుర్తి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కుకు,భూ రక్షకు రైతులు సహాకరించాలని మండల తహాశీలా ్దర్ రాజేశ్వరి అన్నారు.మండలంలోని బుక్కాపురం గ్రామంలో ఆమె కర్నూలు డివిజన్ డిఐ సుబ్బారెడ్డితో కలిసి శనివారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో వ్యవసాయ గ్రామకంతం,స్థిరాస్థుల సర్వేను రెవెన్యూ అధికారులు సర్వేయర్‌లతో కలిసి చేపడుతున్నామన్నారు.మీ స్థిరాస్థులకు ఈ కార్యక్రమంతో రక్షణ దొరుకుతుం దన్నారు.యజమానులకు శాశ్వత హక్కు ,కొనుగోలు,అమ్మకం,దానం,వారస త్వం మొదలగు లావాదేవీలలో వివాదాలకు స్వస్తి చెప్పవచ్చన్నారు.నోటీసులు అందుకునో రైతులు వారికి కేటాయించిన తేదీలలో సర్వేకు హాజరై వారి భూమికి హద్దులు చూపించాలని రైతులకు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంతో ఇక మీదట మీ భూమికి కొలతలకు ధరఖాస్తు చేయవలసిన అవసరం లేదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డివిజన్ డిఐ సుబ్బారెడ్డి,మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి,గ్రామ వైకాపా నాయకులు శంకర్‌రెడ్డి,పరమేశ్వరరెడ్డి,ఆర్ఐ అబ్దుల్ కలాం,విఆర్వోలు,గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలు

**- 1045 మంది విద్యార్థులు**

**బేతంచెర్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 1045 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఆరు పరీక్ష కేంద్రాల్లో ఈనెల 3వ తేది నుండి 18వ తేది వరకు వార్షిక పరీక్షలు నిర్వహిం చనున్నట్లు ఎంఈవో సోమశేఖర్ శనివారం తెలిపారు.సిమెంట్‌నగర్‌లోని పాణ్యం సిమెంట్స్ ఉన్నత పాఠశాల,బేతంచెర్లలోని సెయింట్ ఆన్స్,గ్రేస్,శ్రీ నారాయణ,సుమేధా పాఠశాలలతోపాటు ఆర్‌ఎస్ రంగాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఇందులో 1045మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.విద్యార్థులు ఉదయం 8.30గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.ఉదయం 9గంటల నుండి 12.45 గంటల వరకు పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు వచ్చేటప్పుడు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులుకాని,చేతివాచీలుకాని ధరించి రాకూడదన్నారు.అలాగే సాధారణ దుస్తువులు ధరించి రావాలని సూచించారు.ఆయా పరీక్ష కేంద్రాల నిర్వాహకులకు ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని ప్రశాంత వాతావరణంలో విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాసుకుండేలా చూడాలని తగిన వసతులు ఏర్పాటు చేయాలని తహాసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## బేతంచెర్ల నగర పంచాయతీలో 97.36శాతం పన్ను వసూళ్లు

బేతంచెర్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త: నగర పంచాయతీ పరిధిలోని వివిధ రూపాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను 97.36శాతం పన్నులను నగర పంచాయతీ ప్రజలు మార్చి 31వ తేదినాటికి చెల్లించినట్లు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,కమిషనర్ రమేష్‌బాబు శనివారం తెలిపారు.నగర పంచాయతీ పరిధిలో రూ.1.80కోట్లు పన్నులు చెల్లించాల్సి ఉండగా రూ.1.75కోట్లను చెల్లించినట్లు వారు తెలిపారు.నగర పంచాయతీ అభివృద్ధికి ప్రజలు స్పందించి సకాలంలో పన్నులు చెల్లించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.2019-20 నుండి 2022-23 వరకు పన్నుల చెల్లింపు విషయంలో చెల్లింపుదారులు గందరగోళంలో ఉన్నారని వారి దృష్టికి తీసుకువెళ్లగా దీని పై వారు స్పందించారు. 2019-20లో బేతంచెర్ల మేజర్ గ్రామ పంచాయతీ నుండి నగర పంచాయతీగా రూపుదిద్దుకోవడం జరిగిందని తెలిపారు.అయితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఆన్‌లైన్ అనుమతి ఇవ్వడంతో పన్నుల వివరాలను నమోదు చేయడంలో సమస్య తలెత్తిందని దాని వల్ల కొంత గందరగోళం నెలకొన్న మాట వాస్తవమేనని వారన్నారు.అయితే ప్రజలు సహకరించి పన్నులు చెల్లిస్తే ఇది వరకు చెల్లించిన వాటిని తిరిగి అమరావతి నుండి తెప్పించడం జరుగుతుందని వారు తెలిపారు.అలాగే రైల్వేగేట్ వద్ద గేట్లు పడిన సమయంలో ప్రయాణికులు ఎండలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే గ్రీన్ మ్యాట్‌తో చలువ పందిరి ఏర్పాటు చేస్తామని వారన్నారు.వారితోపాటు జూనియర్ అసిస్టెంట్ సుజాత,టౌనింగ్ ప్లాన్ ఆఫీసర్ అంజాద్ ఉన్నారు.

## ప్రత్యేక కమిటీ ద్వార జలజీవన్ మిషన్ పనులు

**గోనెగండ్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ పనులను గ్రామ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సభ్యుల ద్వార జరపనున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,కార్యదర్శి రంగనాయుకులు తెలిపారు.శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయం నందు గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జలజీవన్ మిషన్ కమిటీని ఏర్పాటు చేశారు.అందులో కమిటీ సభ్యులుగా ఏఎన్ఎం,మహిళ పోలీస్,గ్రామ సర్పంచ్,కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్,వార్డు సభ్యుడు,పీడబ్ల్యుస్కీం సభ్యుడు ఉంటారు.వారి ఆధ్వర్యంలో పనులు జరగనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,కార్యదర్శి రంగనాయకులు మాటాడుతూ జలజీవన్ మిషన్ ద్వార ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి ఉచితంగా కోళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.అలాగే గ్రామానికి ఒహెచ్ఆర్ ట్యాంక్‌లను కూడా నిర్మించనున్నట్లు వారు తెలిపారు.గోనెగండ్లకు రూ. 3.50 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు.పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత 20ఏళ్లుగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య తీరనుందని వారు పేర్కొన్నారు.ప్రస్తుతం గ్రామంలో నాలుగురోజులు ఒక సారి కొళాయిలు నీరు విడుదల అవుతుంది.జలజీవన్ మిషన్ ప్రారంభమయితే రోజు నీటి విడుదల ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో సతీష్,శానిటరిఇన్స్ పెక్టర్ మలాంగ్,సుభాన్,అనిల్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు చేపడదాం

**పత్తికొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు చేపడదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య,జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవన్‌లో సిపిఐ పత్తికొండ మండల సమితి సమావేశం పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మోడీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, మోడీ తప్పులను ఎత్తిచూపి ప్రశ్నిస్తే వారిపై ఈడి,సిబిఐతో వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడం సరైంది కాదన్నారు. దేశ సందపదను కార్పొరేట్ భక్తులకు అప్పనంగా అప్పగిస్తూ సామాన్య ప్రజలు ఏమీ కొనలేని విధంగా ధరలను రోజురోజుకు పెంచుతూ పేదప్రజలపై మరింత పెనుభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమ లింగప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,జిల్లా సమితి సభ్యులు కారన్న,తిమ్మయ య,సురేంద్ర కుమార్, కృష్ణయ్య,ప్రజా సంఘాల నాయకులు గురుదాస్,రంగన్న,నెట్టికంటయ్య, శాఖ కార్యదర్శులు రాజప్ప,జొహరాపురం కాశీ,భక్షాల ఈరన్న,ఏఐఎస్ఎఫ్ నాయకులు అల్తాఫ్,నజీర్ తదితరులున్నారు.

## 4న ఉప్పలదడియలో రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

**కర్నూలు రూరల్,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ఈ నెల 4వ తేదీన మిడుతూరు మండలంలోని ఉప్పలదడియ గ్రామంలో ఉప్పలదడియ రైతుసంఘం వారి ఆద్వర్యంలో శ్రీరామనవమి,గుడ్ ఫ్రైడే,రంజాన్ పండుగల సందర్భంగా 6పండ్లు వేసిన వృషభరాజుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని కమతం జయరామిరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4న ఉదయం 8గంటలకు బండలాగుడు పోటీలు మొదలవుతాయన్నారు. పల్లె జ్ఞానాంధ్రరెడ్డి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.40వేలు,రెండో బహుమతి రూ.30వేలు,మూడో బహుమతి రూ.20వేలు, నాల్గో బహుమతి రూ.15వేలు,ఐదో బహుమతి రూ.10వేలు, ఆరో బహుమతి రూ.6వేలు ఉంటుందన్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎద్దుల బండలాగుడు పోటీల కార్యక్రమానికి అందరు ఆహ్వానితులేని కమతం జయరామిరెడ్డి తెలిపారు.

## జిల్లాస్థాయి కబడ్డీ విజేత ప్యాపిలి జట్టు

**బేతంచెర్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్ కాలనీ నందు వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్యాపిలి జట్టు విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22జట్లు విజయం కోసం రెండు రోజులుగా హోరాహోరీగా తలపడ్డాయి.ఇందులో మొదటి విజేతగా ప్యాపిలి జట్టు,రెండవ విజేతగా తిమ్మాపురం జట్టు,మూడవ విజేతగా సిమెంట్‌నగర్,నాల్గవ విజేతగా బండి ఆత్మకూరు జట్టు,ఐదవ విజేతగా బేతంచెర్ల హనుమాన్‌నగర్ జట్టు నిలిచాయి.వీరికి వరుసగా మొదటి విజేతకు రూ.25వేలు,రెండవ విజేతకు రూ.20వేలు,మూడవ విజేతకు రూ.15వేలు,నాల్గవ విజేతకు రూ.10వేలు,ఐదవ విజేతకు రూ.5వేలను దాతల సహకారంతో ఆలయ నిర్వాహకులు అందజేశారు.

## దాడికి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలి : చల్లా శ్రీలక్ష్మి

**- నాకు ప్రాణహాని ఉంది**

**- కాని నేను అవుకులోనే ఉంటా - జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి**



**అవుకు,ఏప్రిల్1,ప్రభాతవార్త:** అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి పై దాడికి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.చల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాకు ప్రాణహాని ఉంది కాని నేను అవుకును విడిచి వెళ్లనని ఆమె వెల్లడించారు.ఆమె పై శుక్రవారం చల్లా పార్టీ కార్యాలయంలో దాడిచేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.జెడ్పీటీసీ అయిన నా పై దాడిచేస్తే మరి ప్రజలకు రక్షణ ఏముంటుందని ఆమె తెలిపారు.రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలను తీసుకువస్తున్న మహిళల పై దాడి చేయడం తగ్గడంలేదని ఆమె తెలియజేశారు.అవుకు నుండి తనను తరిమివేయడానికి కుట్ర జరుగుతుందని ఆమె వెల్లడించారు.రాజకీయాల్లో ఎదగకుండా కుట్ర జరుగుతుందని ఆమె ఆరోపించారు.అదే విధంగా ఈ ఏడాదిలో ఆమె పై అనేకసార్లు దాడి జరిగిందని కాని దాడికి కారణమైన వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆమె పేర్కొన్నారు.దాడికి కారణమైన రవీంద్రనాథ్‌రెడ్డి,లలితమ్మ,చల్లా విఘ్నేశ్వరరెడ్డి,పృథ్వీల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.అదే విధంగా చల్లా శ్రీలక్ష్మి వర్గీయుల పై దాడి చేయడం పట్ల తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. శుక్రవారం తన పై దాడి జరిపి గాయపరిచారని ఆమె తెలియజేశారు.దాడికి కారణమైన వారి పై కేసు నమోదైందని ఆమె తెలియజేశారు.తనను ఎంత బెదిరించినా,ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా తాను అవుకు నుంచి వెళ్లే ప్రసక్తేలేదని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చల్లా విక్రాంత్‌రెడ్డి,చల్లా చరణ్‌రెడ్డి,చల్లా చైతన్యరెడ్డిలు పాల్గొన్నారు.

## వివాదాల జోలికి వెళ్ళకుండా ప్రశాంతంగా జీవించాలి : డిఎస్‌పి

**రచ్చుమర్రి(మంత్రాలయం),ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వివాదాల జోలికి వెళ్ళకుండా ప్రశాంతకరమైన జీవితాన్ని జీవించాలని డిఎస్‌పి వినోద్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరు పల్లెజీవనం అని చెప్పారు.అటువంటి ప్రశాంతకరమైన గ్రామల్లో వివాదాల జోలికి వెళ్ళి కుటుంబాలను నాశనం చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని సెలవిచ్చారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.మట్కా,పేకాట,కర్ణాటక మద్యం విక్రయించడం, అనుమతులు లేకుండా ఇసుకను విక్రయించడం,రేషన్‌బియ్యం రవాణా,ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పొలాల సమస్యలు పరిష్కరించు కోవాలని తెలిపారు. సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ కిరణ్‌బాబు సిబ్బంది వీరాంజినేయులు,వీరేష్,మహిళా పోలీసులు లక్ష్మిపార్వతి,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా బిఎన్ పేట రోడ్డు

**మద్దికెర,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెర మజార గ్రామమైన బొజ్జనాయిని పేట గ్రామానికి తారు రోడ్డు పనులు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ 70ఏళ్ల చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఈ గ్రామానికి రోడ్డు వేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు గ్రామ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు దోచుకున్న ఘనత వారిదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సహకారంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో రోడ్డు వేసిన తర్వాతే ఈ గ్రామానికి ఓట్ల కోసం వస్తామని చెప్పడం జరిగిందని చెప్పుడు మాటలతో కాలయాపన చేసే ప్రభుత్వం కాదు..అని చేసి చూపించే ప్రభుత్వం మాది..అని అన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత జ్యోతి మహోత్సవం

**బేతంచెర్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** పట్టణ శివార్లలోని కొలుములపల్లె రహదారిలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవ తిరుణాల శుక్రవారం అర్థరాత్రి నుండి వైభవంగా జరిగింది.పట్టణంలోని గ్రామదేవత శ్రీ సుంకులా పరమేశ్వరి ఆలయం నుండి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య జ్యోతులు అమ్మవారి ఆలయాన్ని శనివారం ఉదయానికి చేరుకున్నారు.అనంతరం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.వేలాది మంది భక్తులకు ఆలయ నిర్వాహకులు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో ఆలయ నిర్వాహకులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు పంపిణీ

**వెల్దుర్తి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** ఎస్సీ బాలుర వసతిగృహాంలో శనివారం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్‌తో కలిసి పరీక్షల ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు.హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్ అధ్యక్షతన జడ్పీటిసి సుంకన్న విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి వసతిగృహానికి,హెచ్‌డబ్ల్యూఓకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.రాబోయే కాలానికి మీరే భవిష్యత్తు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**హొళగుంద,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో రైతు మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి లింగంపల్లి-హెబ్బటం మధ్య చింతచెట్టు దగ్గర చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. హొళగుంద గ్రామానికి చెందిన దిడ్డి సిద్ధమల్ల(43) ఆదోనికి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఎదురుగా బైక్‌పై వస్తున్న మొలగవల్లి చాకలి కాశిం బలంగా ఢీకొట్టడంతో దిడ్డి సిద్దమల్ల అక్కడకక్కడే స్పృహ కోల్పోయి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆదోనిలో వైద్యులు బళ్లారికి రెఫర్ చేయడంతో బళ్లారి ఓపిడికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతిచెందినట్లు బంధువులు,ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతుడికి భార్య అంపమ్మ, ఇద్దరు పిల్లలు వున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు, గ్రామస్తులు,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## రైతులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ఆర్‌బికె చానల్ నందు ప్రసారం

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** గత రెండు సంవత్సరాల నుండి శాస్త్రవేత్తలచే విశ్లేషించబడి రైతులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ఆర్‌బికె యూట్యూబ్ చానల్ నందు ప్రసారమవుతున్నాయని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఆర్‌బికె యూట్యూబ్ చానల్ నందు ప్రసారమయ్యే కార్యక్రమాల సమయపట్టికను ఏఓ వరప్రసాద్ విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బికె యూట్యూబ్ చానల్ నందు ప్రసారమవుతున్నాయని అయితే ఈ నెల నుండి సమయపట్టిక ద్వారా రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. సమయపట్టిక అన్ని రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కేవలం వ్యవసాయ సంబంధమే కాకుండ ఉద్యాన,పట్టు పరిశ్రమ,పాడి రైతులకు ఉపయోగపడే విధంగా ఉంటాయని రైతులందరు ఆర్‌బికె యూట్యూబ్ చానల్‌ను వీక్షించి సమయానుగున సమాచారాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ శ్వేత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**- డీపీవో నాగరాజునాయుడు**

**గోనెగండ్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులతో ఉతీ ర్ణత సాధించి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని అలాగే ఎర్రబాడు పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీపీవో నాగరాజునాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో పర్యటించారు.సచివాలయలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.సచివాలయంకు సమస్యతో వచ్చిన ప్రజలకు పనులు వెంటనే చేయాలని ఉద్యోగులకు సూచించారు.గ్రామంలోని పాఠశాలలోని మధ్యహ్నాం భోజనంను పరిశీలించారు.రుచి చూశారు.మరింత రుచికరంగా వంట వండాలని భోజన నిర్వాహకులను కోరారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.పరీక్షల పట్ల సూచనలు సలహాలు అందజేశారు.అనంతరం చెత్త సంపద కేంద్రంను పరిశీలించారు.వర్మీ కంపోస్టు ద్వార పంచాయతీకి ఆధాయం పెంచేవిధంగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని డీపీవో అన్నారు.గ్రామంలోని తడిచెత్త,పొడి చెత్తలను సేకరించి వర్మీకంపోస్టులను తయారు చేసి అమ్మకాలు జరిపి గ్రామ పంచాయతీకి ఆధాయాన్ని పెంచే మార్గం చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు తక్కువ ధరకే ప్లాట్లు

**బనవాసిలో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఏర్పాటు - జిల్లా కలెక్టర్**

**కర్నూలు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** ఎంఐజి లే ఔట్ జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ద్వారా మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరకే ప్లాట్లు అందుబాటులో ఉండబోతున్నాయని, ఇందులో భాగంగా ఎమ్మిగనూరు మండలం బనవాసి లో అన్ని సౌకర్యాలతో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఏర్పాటు అవుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు ఎంఐజి లే ఔట్ జగనన్న స్మార్ట్ టౌన్షిప్ అంశంపై కుడా అధికారులతో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సొంతిల్లు కట్టించుకోడం అనేది ప్రతి ఒక్కరి కల అయితే నిరుపేదలకు ప్రభుత్వమే ఉచితంగా ఇంటిస్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు కూడా కట్టిస్తుందని కానీ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలకు ఆ అవకాశం లేదని స్థలం కొనాలి అంటే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అటువంటి తరుణంలో ఉద్యోగులకు మరియు మధ్య తరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్ (ఎంఐజీ) పేరుతో లేఅవుట్ల రూపొందించి తక్కువ మొత్తానికే పట్టణ పరిధిలో 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్' పేరుతో సౌకర్యాలు, అన్ని అనుమతులతో కూడిన ఇంటి స్థలాన్ని తక్కువ ధరకే అందిస్తోందని జిల్లా కలెక్టర్ అన్నారు. కర్నూలు జిల్లాకు సంబంధించి ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలో 110 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకొని దానికి అనుగుణంగా లే ఔట్ సిద్ధం చేసి 1106 ప్లాట్లు ఏర్పాటు చేశామని వాటికి ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ అనుమతులతో పాటు కుడా అప్రూవల్ కూడా రావడం జరిగిందని, 1106 ప్లాట్లను 3 రకాలుగా విభజించడం జరిగిందని 3 సెంట్లకు సంబంధించి 447, 4 సెంట్లకు సంబంధించి 460, 5 సెంట్లకు సంబంధించి 199 ప్లాట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ వివరించారు. సెంటు ధరకి సంబంధించి డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ ఆమోదం తెలిపిన అనంతరం సాఫ్ట్వేర్ అప్లికేషన్ డెవలప్ చేసి ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగస్తులు ఆన్లైన్ ద్వారానే ప్లాట్ కొరకు అప్లై చేసుకోవాల్సి ఉంటుందని, ప్లాట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కుడా ప్లానింగ్ అధికారి విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్, 1, ప్రభాతవార్తః** మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పార్టీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌రావు యాదవ్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి, యువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, పోతురాజు రవికుమార్ తదితరులు పాల్గొన్న సమావేశంలో తీ వ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మంచి సేవలు అందించి జీవితానే న్న తెలుగుదేశం పార్టీకోసం అంకితం చేసి రోజు ఏపీలో, తెలంగాణలో అతి ఎక్కువ కాలం జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ఘనత సోమిశెట్టికే దక్కుతుందని ఆయన పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనసార కోరుకుంటు ఆ భగవంతుడు నిండు నూరేళ్ల అయిరారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. విద్యాపరంగా రాజకీయ పరంగా వైద్యపరంగా యువత అంతా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించడానికి సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.

## అన్నదాన భవనానికి భూమిపూజ

**మద్దికెర,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి సన్నిధిలో ఏర్పడినటువంటి నూతన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిత్య అన్నదానం సేవ ఆశ్రమంకు శాశ్వత భవన నిర్మాణం కొరకు పెన్నోబలేశ్వర స్వామి దేవాలయ పీఠాధిపతి ద్వారకానాథ్ స్వామి చేతుల మీదుగా స్వామి, అమ్మవార్ల ఆశీస్సులతో భూమి పూజ చేయడం జరిగింది. తలారి శకుంతల పరశురాముడు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామికి పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన సేవ ఆశ్రమం నందు భోజనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ద్వారకానాథ్ స్వామి మాట్లాడుతూ మహా అద్భుతాలు దేవాలయ నిర్మాణం శాశ్వత నిత్య అన్నదానం మరియు శాశ్వత అన్నదాన భవనం నిర్మాణం కొరకు శంకుస్థాపన భూమిపూజ కార్యక్రమాలు చూస్తుంటే సాక్ష్యాత్తు జగత్ రక్షకుడు శ్రీమన్నారాయణుడే ఇంతటి కార్యాన్ని చేస్తున్నారన్నది ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. సామాన్యుడైన తలారి పరశురాముడు చేత ఇంతటి మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎన్నో విశిష్టలతో దేవాలయ నిర్మాణం చేపట్టడం మన అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం పరశురాముడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిమ్మప ్ప,శివ,గణేష్,మల్లికార్జున స్వామి,మురళీ,రవి,నాగేంద్ర, సరోజ,గోవిందమ్మ,హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ స్పీడ్‌బాల్ అసోషియేషన్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎంఎఫ్ ఇమ్మానియేల్

**వెలుగోడు,మార్చి1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌స్పీడ్‌బాల్ అసోషియేషన్ వైస్‌ప్రెసిడెంట్‌గా లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఎంఎఫ్ ఇమ్మానియేల్ ఎన్నికయ్యారు.బుధవారం వెలుగోడు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్పీడ్‌బాల్ అసోషియేషన్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఎంఎఫ్ ఇమ్మానియేల్ ఎంపిక పట్ల వెలుగోడు పట్టణప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## 4న క్రికెట్ పోటీలు

**దేవనకొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ఈ నెల 4వ తేదీన బంటుపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి తిరునాల సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,గ్రామయువత శనివారం తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 3వ తేదీలోపు ఎంట్రీఫీజు రూ.500లు చెల్లించి టీం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20వేలు ఇ ఆంజనేయులు గౌడ్ అద్వకేట్ డోన్ రూ.10వేలు,ఇ రాజశేఖర్‌గౌడ్ పల్లెదొడ్డి రూ.5వేలు,ఇ సాయిబాబాగౌడ్ అల్లుడు రంగస్వామి గౌడ్ కృష్ణాపురం రూ.5వేలు,రెండో బహుమతి రూ.10వేలు నడిపి నాగేంద్రయ్యగౌడ్,వడ్డ భాస్కరాచారి,వడ్ల పురుషోత్తం ఆచారి,మూడో బహుమతి రూ.5వేలు బంటుపల్లి సంజప్ప గౌడ్ మనవళ్లు ప్రకాష్‌గౌడ్,యుగంధర్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,రాజు గౌడ్,చిరంజీవి గౌడ్‌లు అందచేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9347153284,8919998971ను సంప్రదించాలన్నారు.

## బిలిజలకు ప్రాధాన్యత కల్పిస్తే టిడిపి విజయఢంకా

**-కర్నూలు,నంద్యాల జిల్లాల్లో బలిజ ఓటు బా ్యంకు టిడిపికి అండ**

**నంద్యాల టెక్కె, ఏప్రిల్, 1,ప్రభాతవార్తః** రాయలసీమ జిల్లాల్లో అత్యధిక ఓటు బా ్యంకు కలిగిన బలిజ సామాజిక వర్గానికి వచ్చే ఎన్నిల్లో సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పిస్తే టిడిపి పార్టీ విజయం నల్లేరుమీద నడికేనని నంద్యాలకు చెందిన టిడిపి నేత కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టరు వెదుర్ల రామచంద్రారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్‌లు పేర్కొనా న్నరు. శనివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు కాపు, బలిజ నాయకులతో సమావేశం నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కాపు, బలిజ సామాజిక వర్గాలన్ని పూర్తిగా తొక్కివేయబడ్డాయని పేర్కొన్నారు. బలిజ సామాజిక వర్గానికి ఉన్న బలమైన ఓటు బా ్యంకు దృష్ట్యా ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించాలని కోరారు. బలిజ వర్గీయులంతా ఏకపక్షంగా మద్దతుగా నిలిచి పార్టీని విజయపదం వైపు తీసుకెళ్లడానికి ముఖ్యపాత్ర పోషిస్తారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా ఎంతో అభివృద్ధిని సాధించారని వారికి అనేక చేయూత నిచ్చామని పేర్కొన్నారు. భవిష్యత్తులో వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబును టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఎవిఆర్ ప్రసాద్‌ను సన్మానించారు.

## జగనన్నే మా భవిష్యత్తు

**- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**కల్లూరు, ఏప్రిల్, 1,ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏమి కావాలో అందించే నిజమైన నాయకుడని, ఇచ్చిన మాటను నెరవేర్చే గొప్ప నాయకుడని మేనిఫెస్టోని భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి ఇచ్చిన హామిలన్నింటిని ఇప్పటికే 95 శాతం నేరవేర్చిన గొప్ప ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనడంలో అతిశయోక్తి లేదు. చంద్రబాబు నాయుడికి, మన నాయకునికి తేడా గమనించాలని కోరారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని వార్డు కన్వీనర్లు, గృహసారథులను కలుపుకొని మీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వానికి మన జగనన్న ప్రభుత్వానికి తేడా ఉందా లేదా అని ఈ ప్రభుత్వంలో మీకు అందిన సంక్షేమ పథకాలు చూసి ఈసారి మీరు జగనన్నకు ఓటు వేయ ండని తెలపాలన్నారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా అవ్వా తాతలకు ఇచ్చే ఫించన్ ఇప్పుడు జగనన్న ప్రభుత్వంలో ఇచ్చే ఫించన్‌కు తేడా చూడండి అని కోరారు. 1వ తేది ఉదయాన్నే నిద్రలేపి వాలంటీర్ల రూపంలో జగనన్న అవ్వా తాతలకు ఫించన్లు ఇస్తున్నారని, మీరు జగనన్నకు తోడుగా ఉండాలని చేతులు జోడించి వారిని అడగండి అని వార్డు కన్వీనర్లుకు గృహసారథులకు సూచించారు. కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య, డిప్యూటి మేయర్ సిద్దా రేణుక, మార్కెట్‌యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి, నాలుగు మండలాల జడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, నాలుగు మండలాల కల్లూరు అర్బన్ జేసిఎస్ కన్వీనర్లు, మండల ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## "పోతిరెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు'

**బెలుం(కొలిమిగుండ్ల), ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలో పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు ఊప ందుకున్నాయి. గత నాలుగు రోజుల క్రితం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించగా, తాజాగా శనివారం మండలంలోని బెలుం గ్రామంలో రజకుల కోసం దోబీఘాట్ నిర్మాణంలో బాగంగా నూతన బోరును ఏర్పాటు చేసి, దానికి మోటారు బిగించి ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ప్రారంభించారు. రూ.2లక్షలకు పైగా నిధులతో రజకులకు దోబీ ఘాట్ నిర్మాణం చేపడుతున్నారు. మరోవైపు బెలుం గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటికతో పాటు, హిందూ స్మశాన వాటికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రజకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

## 50శాతం రాయితీతో ఆవులు,మేకలు,కోళ్లు

**పత్తికొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** జాతీయ వర్షాధార ప్రాంతం పథకం కింద ఆవులు,మేకలు,కోళ్లను 50శాతం రాయితీతో రైతులకు ఇవ్వబడునని వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు. శనివారం మండల పరిధిలోని చిన్నహుల్తి గ్రామంలో జాతీయ వర్షాధార ప్రాంత పథకం కింద సబ్సీడీ ద్వార రైతులకు పెద్దేరు పశువుల మార్కెట్ నందు సర్పంచ్ కేశవరెడ్డి చేతుల మీదుగా రైతులకు పశువుల సంతలో ఆవులను కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామం నందు ఆవులు 8యూనిట్లు,కోళ్లు 28యూనిట్లు, మేకలు 22యూనిట్లు,పళ్ల తోటలు 8యూనిట్లు ఇవ్వబడునన్నారు. ఒక రైతుకు ఒక యూనిట్ కింద 2ఆవులు,10మేకలు, 20కోళ్లు,పండ్లతోటలు ఐదెకరాలు చొప్పున 50శాతం రాయితీ ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వినయ్,వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాషా,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ,అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ నాయక్,ఆర్‌బికె వాలంటరీ వీరాంజనేయులు పాల్గొన్నారు.

